'వెలుగు'లో ఉచిత కంటి వైద్య శిబిరం

మదనపల్లె అర్బన్: మండలంలోని వెలుగు వృద్ధాశ్రమంలో అప్పనిపల్లి భాస్కరాచారి తండ్రి ఈశ్వరాచారి జ్ఞాపకార్థం మదనపల్లె లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధులకు, పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కేబినేట్ సెక్రటరీ జి.గౌతమ్‌రెడ్డి, ఎ.భాస్కరాచారి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మహేష్‌బాబు, లియో క్లబ్ జోన్ చైర్‌పర్సన్ భవేష్, ప్రెసిడెంట్ వెంకటేష్, లైన్స్ క్లబ్ షఫి, లైన్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వెలుగు ప్రిన్సిపల్ పి.లీనాకుమారి వెలుగు ప్రత్యేక పాఠశాల కార్యక్రమాలను గురించి వివరించారు. గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేది ప్రపంచంలో 200 దేశాలలో తన సేవలను విస్తరించి ఉందననీ, మదనపల్లెలో 40 ఏళ్లుగా తన సేవలను విస్తరింప చేస్తున్నదని లైన్స్ క్లబ్ వారిచే ఉచితంగా 20 వేల మందికి కంటి ఆపరేషన్లు చేశామని తెలిపారు. సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ ఉందనీయమన్నారు. కంటి పరీక్షలు, అందరికీ అన్నం సమకూర్చడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉందని చెప్పారు. వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో లైన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం సంతోషంగా దగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ గీత, నర్స్‌బశాంతి, వెలుగు వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

'అన్నమయ్య'కు అనుమతులు

- జిఒఆర్‌టి నెంబర్-2076 జారీ
- రూ.787.77 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం
- వారం రోజుల వ్యవధిలో టెండర్లు!

వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి

ఎట్టకేలకు అన్నమయ్య రిజర్వాయర్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. గత ఏడాది నవంబర్ 19వ తేదీ జవాద్ తుఫాన్ ధాటికి అన్నమయ్య రిజర్వాయర్ మట్టికట్ట పూర్తిగా తెగి పోవడంతో నామరూపాలు లేకుండా పోయిన సంగతి తెలిసిందే. రిజర్వాయర్ దిగువభాగంలోని పులపత్తూరు, మందపల్లి, రామచంద్రాపురం, గుండ్లూరు, తోగూరుపేట, శేషమాంబపురం గ్రామాలు వరద నీటిలో చిక్కుకు పోయిన ఘటనలో 39 మంది మనుషులు, వందలాది పశు, ఆస్తి నష్టాలు వాటిల్లిన సంగతి తెలిసిందే. జిల్లా నీటిపారు దలశాఖ, విజయవాడకు చెందిన హైడ్రాలజీ, డిజైనింగ్, ఇతర విభాగాలకు సంబంధించిన ఇంజినీరింగ్ నిపుణులు, ఉన్నతాధికారులు పలు మార్లు పరిశీలించారు. అనేక వడపోతల తర్వాత ఓ ప్రయివేటు ఏజెన్సీ సహాయంతో ప్రతిపాదనలు తయారు చేయించారు. అనంతరం జిల్లా నీటి పారుదలశాఖ రూపొందించిన రూ.787.77 కోట్ల ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రివర్స్ టెండరింగ్ అనంతరం జ్యుడీషియల్ రివ్యూ చివరి దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం జిఒ ఆర్‌టి నెంబర్-2076ను జారీ చేసింది. అన్నమయ్య రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో కాంక్రీట్‌తో నిర్మించడంతోపాటు 10 గేట్ల ద్వారా ఐదు లక్షలకుపైగా వరద డిశ్చార్జి సామర్థ్యంతో నిర్మించనున్నారు. వారం రోజుల వ్యవధిలో జిల్లా నీటిపారుదలశాఖ టెండర్ల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. తాజాగా జారీ చేసిన జిఒలో రెండేళ్ల వ్యవధిలో కాంక్రీట్‌తో రిజర్వాయర్‌ను పూర్తి చేయడానికి సంబంధించిన గైడ్‌లెన్స్ విడుదల చేసింది.

ఎన్‌హెచ్-42పై ట్రాఫిక్ సమస్య తీర్చండి

కేంద్ర మంత్రి గడ్కరీకి ఎంపీ మిథున్‌రెడ్డి వినతి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం ఇస్తున్న రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి

రాయచోటి: పుంగనూరు మీదుగా మదనపల్లె నుండి పలమనేరు సెక్షన్‌కు గల జాతీయ రహదారి-42పై ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి డిపిఆర్‌ను ఆమోదించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ఢిల్లీలో బుధవారం వినతిపత్రం సమర్పించారు. రాజంపేట నియోజకవర్గంలోని రాష్ట్ర రహదారులైన ఎస్‌హెచ్-498, ఎస్‌హెచ్-065లను జాతీయ రహదారులుగా మార్చాలని, రాయచోటి మీదుగా రాజంపేట-కదిరి రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని కోరారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు మీదుగా మదనపల్లె నుండి పలమనేరు సెక్షన్‌కు గల ఎన్‌హెచ్-42 ఈ రహదారి, పుంగనూరు పట్టణానికి బైపాస్‌తో నిర్మించ బడిందని, 2017-18లో తీసుకున్న తాజా ట్రాఫిక్ సెన్సస్ వివరాల ప్రకారం, ట్రాఫిక్ తీవ్రత 12220 పిసియులుగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు క్యారేజ్‌వే వెడల్పు 7.0 మీటర్లు మాత్రమే ఉందని, ఇది ట్రాఫిక్ అవసరాలను తీర్చడానికి సరిపోదని, దీని అభివృద్ధికి సంబంధించి నవివరమైన ప్రాజెక్ట్ రిపోర్టు (డిపిఆర్) కూడా పూర్తయిందని పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ ఇంకా ఆమోదించలేదని, డిపిఆర్‌ను ఆమోదించడంలో విపరీతమైన జాప్యం టెండర్ ప్రక్రియను ఆలస్యం చేస్తోందన్నారు. డిపిఆర్‌ను ఆమోదించాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరామన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని రాష్ట్ర రహదారులైన ఎస్‌హెచ్-498, ఎస్‌హెచ్-065లను జాతీయ రహదారులుగా మార్చడం, చిత్తూరు జిల్లాలో రాష్ట్ర రహదారులైన పుంగనూరు-శంకరాయలపేట క్రాస్ నుండి బైరెడ్డిపల్లె రోడ్డు (ఎస్‌హెచ్-498, పొడవు 32.79 కి.మీ), పుంగనూరు-పులిచెర్ల-చినగొట్టిగల్లు (ఎస్‌హెచ్-065, పొడవు 67.95 కి.మీ) రహదార్లలో వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్ర రోడ్లు, జాతీయ రహదారులైన ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-71లను ఎన్‌హెచ్-40ని క్రాస్ చేస్తూ కలుపుతాయని, కర్నాటక రాష్ట్రం నుండి తిరుపతి పట్టణం, మదనపల్లి, కడపలకు వచ్చే ట్రాఫిక్ కోసం షార్ట్‌కట్ మార్గాన్ని ఏర్పరుస్తాయన్నారు. ఈ రెండు రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలని కోరామన్నారు. రాయచోటి మీదుగా రాజంపేట-కదిరి రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా రాజంపేట నుండి రాయచోటి మీదుగా కదిరి వరకు ఉన్న రాష్ట్ర రహదారి ముఖ్యమైన యాత్రా కేంద్రాల గుండా వెళ్ళే చాలా ముఖ్యమైన రహదారి అని, పండ్లు, పొద్దుతిరుగుడు, గ్రౌండ్ గింజ మొదలైన వాటిని బెంగళూరుకు సాఫీగా రవాణా చేయడానికి ఇది ఏకైక రహదారి అని, ఎపి ప్రభుత్వం 03-11-2020న విజయవాడలో గల కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయంకు డిపిఆర్‌ను సమర్పించిందని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభ్యర్థనను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని కోరామన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వీటిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.

లక్ష్య సాధనకు బ్యాంకర్లు కృషి చేయాలి : కలెక్టర్

బ్యాంకర్లతో కలిసి ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్లు భాగస్వాముల వ్వాలని కలెక్టర్ గిరీష బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ గిరీష పిఎస్ అధ్యక్షతన బ్యాంకర్లతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్ఆర్సీ) సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక రకాలయిన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు వెంటనే రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన పిఎంఇజిపి, పిఎంఎవై, పిఎంఎంవై, స్టాండప్ ఇండియా, జగనన్న తోడు, పీఎం స్వనిధి, పథకాలకు సంబంధించి తాజాగా విడుదలైన నిర్వహణ మార్గదర్శకాలను అనుసరించి పరిశ్రమల శాఖ, డిక్కీ ప్రతినిధులు సబ్ కమిటీ సమావేశం నిర్వహించుకునే అర్హత ఉన్న యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవకాశం కల్పించాలరి పేర్కొన్నారు. ముద్ర స్కీము ద్వారా అర్హులైన చేనేతలకు అందాల్సిన రుణాలను అందించడంలో బ్యాంకర్లు లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన పలురకాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని తెలియజేశారు. జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.9381.00 కోట్ల లక్ష్యానికి గానురూ.13643.20 కోట్ల రుణాలు మంజూరు చేసి 145 శాతం ఆర్థిక ప్రగతిని సాధించామన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు గాను రుణాల రూ.5302.42 కోట్ల లక్ష్యానికి గాను రూ.7878.44 కోట్ల రుణాలను మంజూరు చేసి 149 శాతం ఆర్థిక పురోగతిని సాధించామన్నారు. సామాజిక వసతుల కల్పన రుణాలు పెంచేలా చూడాలని జిల్లా పరిశ్రమల అధికారి, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను, బ్యాంకర్లను, డిక్కీ ప్రతినిధులకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఈ విషయంలో లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు అధికారులు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో 50 శాతం మంది పాడి పరిశ్రమపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఒక్కొక్క బ్యాంకు పాడి పరిశ్రమకు కనీసం ఐదు యూనిట్లకు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. అమూల్ పాల సేకరణ చేస్తున్నందున పాడి పరిశ్రమరంగం వృద్ధికి బ్యాంకర్లు అధికారులు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధకం, పౌల్ట్రీ, పరిశ్రమలు, చేనేత తదితర రంగాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక దోహదపడాలని సూచించారు. జిల్లాలో ఔత్సహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహకాన్ని అందిస్తూ ఆయా రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు, పెట్టుబడి మొత్తాన్ని అందించేందుకు సహకరించాలన్నారు. జిల్లాలో బడుగు బలహీన వర్గాలు ఆర్థిక ప్రగతిని అధికమించేందుకు ఏర్పాటయిన సబ్ కమిటీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చాలన్నారు. ఎస్సీ ఎస్టీ ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలను గుర్తించి ప్రోత్సహించాలని అధికారులకు, డిక్కీ ప్రతినిధులకు సూచించారు. అలాగే పరిశ్రమల శాఖ పరిధిలో ఇంకనూ ఏవైనా పెండింగ్‌లో ఉన్న యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పేదలకు ఇళ్ళు పథకంలో భాగంగా గృహ నిర్మాణం కోసం అదనంగా రుణాలు అవసరం అయిన మహిళలకు రుణ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి.వెంకటేశ్వరరెడ్డి, నాబార్డు డిడిఎం విజయ్ విహారి,, ఆర్బీఐ ఎల్డిఎం అనిల్ కుమార్, ఎస్బిఐ యూపీఐ ఏపీజీబి ఆర్.ఎం.లు రామకృష్ణ, భాస్కరు, ప్రసాద్, పరిశ్రమల శాఖ డిఎం నాగరాజు, డిఆర్డీఏ పిడి సత్యనారాయణ, వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ జెడిలు ఉమామహేశ్వరమ్మ, డాక్టర్ గుణశేఖర్ పిళ్ళై, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్రనాథ్ బాబు, డిక్కీ జిల్లా ప్రతినిధి శివశంకర్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

తుపాను బాధిత రైతులను ఆదుకుంటాం : డిఎఒ

ప్రజాశక్తి నిమ్మనపల్లి

మాండూస్ తుపాను వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు. బుధవారం మదనపల్లి డివిజన్ ఎడిఎ శివశంకర్, ఎఒచంద్రశేఖర్‌లతో కలిసి మండలంలో ఆమె విస్తృతంగా పర్యటించారు. తుపాను ప్రభావంతో కొమ్మిరెడ్డిగారిపల్లి వద్ద దెబ్బతిన్న వరి పంటలను, వరి ధాన్యాన్ని పరిశీలించారు. నిమ్మనపల్లి రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి ఆర్‌బికె ద్వారా రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం రెడ్డివారిపల్లి, వెంగంవారిపల్లి వద్ద నిర్మిస్తున్న మల్టీపర్పస్ గోడౌన్ నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుపాను ప్రభావంతో ప్రస్తుతం కోత దశలోని వరి పంటలు పూర్తిగా దెబ్బతినిందన్నారు. చాలా వరకు వరి పంటలు నీట మునిగాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో మండలంలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేస్తామన్నారు. బాధిత రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. త్వరలో ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు. రెండు రోజుల్లో స్థానిక వ్యవసాయ అధికారులు పూర్తి పంట నష్ట వివరాలను సేకరించి తుది నివేదికను ప్రభుత్వానికి పంపుతారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కె.వి.రమణారెడ్డి, సచివాలయ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, శ్రీకాంత్, వెంకటేష్, జయ కృష్ణవేణి, రెడ్డిబాబు, కుమార్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలను సేకరిస్తున్న డిఎఒ ఉమామహేశ్వరమ్మ

మైనార్టీలపై బిజెపి మొసలి కన్నీరు : డిసిసి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సంపూర్ణ అక్షరాస్యతతో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని పాలకులు చెబుతున్న విధానాలకు వ్యతిరేకంగా కేంద్రం అనుసరిస్తుందని, మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోందని అన్నమయ్య డిసిసి మైనార్టీ అధ్యక్షులు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ ఘాటుగా విమర్శించారు. అక్షరాస్యతను పెంచేందుకు కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వాలు విద్యారంగం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అబుల్ కలాం ఆజాద్ పేరుతో పేద మైనార్టీ విద్యార్థుల చదువు కోసం కొన్ని సంవత్సరాలుగా ఇస్తున్న స్కాలర్‌షిప్‌లను రద్దు చేస్తూ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తీసుకున్న ఆయన తప్పు పట్టారు. ఒకవేళ అబుల్ కలాం పేరు పెట్టేందుకు ఇష్టం లేకపోతే స్మృతి స్కార్‌షిప్‌లపై ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని వెల్లడించారు. బిజెపి రాజగురువు సావర్కర్ పేరు పెట్టినా ఏ ఒక్కరు అభ్యంతరం చెప్పమన్నారు. దేశ వ్యాప్తంగా మైనార్టీ వర్గాలు ఇప్పటికే చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. మైనార్టీలకు చదువుకునేందుకు పూర్తి స్థాయిల అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అబ్దుల్ కలాం పేరుతో ఉన్న స్కాలర్షిప్ పథకాన్ని కొనసాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ దుర్మార్గపు చర్యలకు పూనుకోవడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికే అనేక మంది పిల్లలు ఈ స్కాలర్షిప్ మీద ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్నారని తెలిపారు. రాజకీయంగా ముస్లిం మైనార్టీలను బిజెపి ప్రభుత్వం అనగదొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వివిధ సంక్షేమ పథకాలకు వేల కోట్లు ఖర్చు పెడుతున్న కేంద్రం, మైనార్టీల విషయంలో చిన్న చూపు చూస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ విధానాలపై రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలను చైతన్యపరిచి ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మన్సూర్ విక్టోరియాస్ జాకీర్‌బాషా పాల్గొన్నారు.

17న విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

మదనపల్లె అర్బన్: ఈ నెల 17వ తేదీన అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, మునిగోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మదనపల్లె ఎన్‌జిఒ అధ్యక్షులు నరసింహులు, కార్యదర్శి రెడ్డిశేఖర్, ఎటిఒ శ్రీనివాసులు, ఎస్‌టిఒ ఉమాశంకర్, రిటైర్డ్ ఎటిఒ రెడ్డెప్ప హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

రాయచోటి టౌన్: సంబేపల్లె మండలంలోని ప్రకాష్ నగర్ కాలనీ సర్పంచ్ మోహన్ ఇటీవల జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడి చికిత్సపొంది ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్నారు. బుధవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సర్పంచ్ మోహన్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్తితులునడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతుడు కావాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, కాకులపల్లె రమణారెడ్డి, నాయకులు జీవి సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండమర్ల రామచంద్రయ్య నాయుడు, రెడ్డిరామయ్య, డీలర్ ఆదినారాయణ, చిన్నప్ప, వెంకట స్వామి, ఖాదర్ పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి

మదనపల్లె అర్బన్: గంజాయి, డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ మాట్లాడుతూ అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి, డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌గా ప్రభుత్వం మార్చిందని తెలిపారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల చాలా వరకు మత్తు పదార్థాలను బానిసలు చేసేశారని పేర్కొన్నారు. కార్ర్యక్రమంలో బిసి నాయకులు శ్రీరాములు, ప్రణయ్, ఉమేష్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్

ఇనుప కడ్డీలు, సిమెంట్ గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - బి.కొత్తకోట

జగనన్న గృహ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. బుధవారం పిటిఎం మండలంలోని కందుకూరు, పెద్దతిప్పసముద్రం, గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇళ్లు ఉండాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సిమెంటు, స్టీలు, ఇసుక సకాలంలో ఇస్తామన్నారు. లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. పిటిఎం మండలంలో జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు నీరు, ఇసుక సమస్య లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు.ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణులు ఉన్నారు, ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారు, రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబంధిత ఎఎన్ఎంకు సూచించారు. బాలింతలు, గర్భిణులలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన భోజనం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనతను పూర్తిగా నివారించి సచివాలయం పరిధిలో ఒక్కరు కూడా అనీమియా బాధితులు లేకుండా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ స్కూల్లో చదివే చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండే విధంగా చూడాలన్నారు. మండలంలో వాలంటీర్ల ఖాళీలు ఉండకూడదని ప్రతి వాలంటీరు తమ పరిధిలో టెస్టిమోనియల్స్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలలో ఎలా అమలు అవుతుందని, మెనూప్రకారం సమయానికి భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా పాఠశాలలను తరచూ విజిట్ చేయాలని వారికి సూచించారు. వెల్ఫేర్ సెక్రటరీలు జగనన్న గోరుముద్ద, మధ్యాహ్న భోజన పథకం విజిట్ చేయాలని, పాఠశాలల్లో మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తున్నారా లేదో పర్యవేక్షించాలన్నారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్ మేనేజ్మెంట్ ఫండ్ (టిఎంఎఫ్) సక్రమంగా వినియోగిస్తున్నారో లేదో కూడా చూడాలన్నారు. క్లాప్ మిత్రలకు జీతాలు పెండింగ్ లేకుండా సకాలంలో ఇవ్వాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ఆరోగ్యశ్రీ కార్డులకు ఇకెవైసి తప్పక చేయించాలన్నారు. అనంతరం కలెక్టర్ సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, వైఎస్ఆర్ పింఛన్ కానుక, జగనన్న అమ్మఒడి, రైతు భరోసా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ఎస్-ఎల్ఎ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరుపై అక్కడి ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మదనపల్లె ఆర్‌డిఒ మురళి, తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఒ గిరిధర్‌రెడ్డి, ఎంఇఒ నారాయణ, జడ్‌పిటిసి శివన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలకు పెద్దపీట : 'గడికోట'

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

క్రీడలకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడా సంబరాలలో భాగంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో గెలుపొంది జోనల్ స్థాయికి ఎంపికైన 28 మంది క్రీడాకారులుకు యూసుఫ్ సహకారంతో క్రీడా డ్రస్సులు, బాల్స్‌ను శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ విద్యార్థులు, యువకులు అన్ని రకాల క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రోత్సాహకానికి తాను అన్ని రకాలుగా సహకరిస్తానని చెప్పారు. క్రీడాకారులుకు సహకరిస్తున్న స్పాన్సర్ యూసుఫ్‌ను ఆయన అభినందించి, ఈ క్రీడాకారుల ప్రోత్సాహకానికి తనవంతు సహకారం అందించారు. నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు తాను సహకరిస్తామని, ఇందుకు జనవరి మొదటి వారంలోగా ఏర్పాట్లు పూర్తిచేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, పిఆర్‌టియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు శ్రీనివాసరాజు, వైఎస్ఆర్‌సిపి మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, ఫయాజ్ అహమ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్ హుసేన్, నిస్సార్, రిజ్వాన్, గౌస్‌ఖాన్, రియాజ్, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, సలీం, జయన్న నాయక్, భాస్కర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు బుజ్జిబాబు, జబీఉల్లా, హజరత్ ఖాదర్ వలీ పాల్గొన్నారు.

'శుద్ధిజలం అందించడమే ధ్యేయం'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

నియోజక వర్గ ప్రజలందరికీ శుద్ధి జలం అందించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని జాతీయరహదారి జూనియర్ కళాశాల గునికుంట్ల క్రాస్ రోడ్డు సమీపంలోనూ, 3వ వార్డులోని లక్ష్మీ థియేటర్ బ్యాక్ సైడ్ కొత్తపల్లె ప్రాంతాలలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన 2000 ఎల్‌పిహెచ్ సామర్థ్యం గల మినరల్ వాటర్ ప్లాంట్లను శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రాంతాలలో మినరల్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు కావడంపై ఆ ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమయ్యింది. అందుకు సహకరించిన ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డికి, కౌన్సిలర్లకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, పిఆర్‌టియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు శ్రీనివాసరాజు, వైఎస్ఆర్‌సిపి మదనపల్లె నియోజక వర్గ పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, ఫయాజ్ అహమ్మద్, అల్తాఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్ హుసేన్, నవరంగ్ నిస్సార్, నాయకులు రిజ్వాన్, రియాజ్, గౌస్‌ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, అన్నా సలీం, జయన్న నాయక్, భాస్కర్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జబీఉల్లా, హజరత్ ఖాదర్ వలీ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రామాపురం : పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కల్పనాయి చెరువు గ్రామంలోని, గాలం గుండ్లపల్లె హరిజనవాడ మూగిరెడ్డిగారిపల్లెల్లో గడప గడప్ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ గడి కోట జనార్దన్‌రెడ్డి రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ స్వరం వెంకటసుబ్బారెడ్డి, మండల వైస్ సర్పంచ్ రవిశంకర్‌రెడ్డి ఎంపీటీసీ లక్ష్మీదేవి, సర్పంచి వైష్ణవి, సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచి రామకృష్ణ, చిన్నప్ప , చెన్నారెడ్డి, జనార్ధన్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు

ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత ఉండాలి

వీరబల్లి : ఆర్థిక లావాదేవీల్లో పాదర్శకత ఉండాలని అన్నమయ్య జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రామ సమాఖ్యల అంతర్గత ఆడిట్‌లో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 27 గ్రామ సమాఖ్యల ఆర్థిక లావాదేవీలు నిశితంగా పరిశీలించి, అన్ని రకాల లావాదేవీలు అత్యంత పారదర్శకంగా ఉండేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. వందశాతం రికవరీలు ఉండాలని సూచించారు. బాకాయి పడ్డ సంఘాల ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి వసూళ్లు అయ్యేలా చూడాలన్నారు. ఈనెల చివరికి ఎక్కువ బకాయిలున్న సమాఖ్యల సిబ్బందిని తొలగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎపిఎం ఖాదర్‌వలి, లీగల్ కో-ఆర్డినేటర్లు ఆనందబాబు, వెంకటరమణ, సీసీలు వెంకటలక్ష్మి, శంకర్ నాయక్, సుభద్రమ్మ, కుల్లాయప్ప, బాలగుర్రయ్య, క్రిష్ణయ్య పాల్గొన్నారు.

పొద్దుతిరుగుడు రైతులను ఆదుకోవాలి

వీరబల్లి: మాండూస్ తుపాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన పొద్దుతిరుగుడు రైతులను ఆదుకోవాలని వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్ రెడ్డి మంగళవారం వ్యవసాయశాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ కారణంగా రెండు రోజులు నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల మండలంలో ఉన్న రైతులు పొద్దుతిరుగుడు పంట సాగుచేసేందుకు విత్తనాలన్నీ నీటమునిగాయని చెప్పారు. ఒక్కొక్క ఎకరాకు రూ. 30 వేల చొప్పున ఖర్చు చేసి విత్తనాలు నాటారని చెప్పారు. వర్షం కారణంగా తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. పంట పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి బాధిత రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా, మండల స్థాయి అధికారులను కోరారు.

సమస్యల పరిష్కారమే ఎజెండాగా మండల సమావేశం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

సమస్యల పరిష్కారమే ఎజెండాగా మండలం సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశాన్ని ఎంపిడిఒ శంకరయ్య ప్రారంభించారు. మండల అధ్యక్షులు ఎంపిపి లక్ష్మీ నరసమ్మ, జెడ్‌పిటిసి రామచంద్రయ్య యాదవ్, మండల ఆర్‌బికె చైర్మన్ అనితా సంజీవరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అరుణ్ కుమార్ రెడ్డి సభా వేదికపై ఆహ్వానించారు. మండల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నట్లు మండల ఎంపిపి తెలిపారు. జెడ్‌పిటిసి రామచంద్రయ్య మాట్లాడుతూ తహశీల్దార్ ధనుంజయులు ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా సకాలంలో పనులు చేస్తున్నారని కొనియాడారు. ఎంపిడిఒ శంకరయ్య మాట్లాడుతూ ఈవిడతలో 305 పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. మూడు సర్వసభ సమావేశానికి హాజరుకాని ఎంపిటిసిలపై రాజ్యాంగ బద్ధంగా వారి పదవి నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వెలుగు ఎపిఎం మాట్లాడుతూ గృహనిర్మాణాలు నిర్మించుకున్న వారికి పునాదులు వేయడానికి మహిళ గ్రూపులో ఉన్న మహిళలకు సంఘమిత్ర ధారా ముప్పై ఐదు వేలు ఆర్థిక సహాయం రూపాయి వడ్డీ ఇస్తామని తెలిపారు. అలాగే ఎంఇఒ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ మండలంలో నిర్మిస్తున్న నాడు నేడు పనులకు ఎనిమిది కోట్లు నగదును పేరెంట్స్ కమిటీ అకౌంట్లో వేసిన ప్రభుత్వమని కొనియాడారు.ఎనిమిదో తరగతి చదువు తున్న విద్యార్థులకు అందరికీ ల్యాప్టాప్‌లు వచ్చాయని తెలిపారు. పశువైద్యాలు కిరణ్మయి మాట్లాడుతూ పాడియావులు మేత కోసం కెసిసి దారా బ్యాంకులు 26,000 నగదు ఇస్తారని వాయిదా పద్ధతిలో చెల్లించి సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అలాగే పాడి పశువులకు అనారోగ్యంతో ఉన్నప్పుడు అత్యవసర సమయంలో 1962 ఫోన్ చేస్తే అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎదసూది ఇంజక్షన్ 1350 రూపాయలు దొరుకుతుంది ప్రభుత్వం 850 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని రైతు 500 రూపాయలు కడితే సరిపోతుందని అన్నారు. పాడియావులు మృతి చెందినప్పుడు ఇన్సూరెన్స్ రాలేదని బాధపడాల్సిన అవసరం లేదని పాడి ఆవు కొనుగోలు చేసేటప్పుడు ఆవుకున్న కమ్మ నెంబర్‌కు కొనుగోలు దారుడు ఆధార్‌తో అన్నసంధానం చేసుకున్న వారికి సిఎం నిధులనుంచి డబ్బులు వస్తుందన్నారు. విద్యుత్ శాఖ ఎఇ గిరిధర్ మాట్లాడుతూ కోటి 50 లక్షలుతో బడికాయలపల్లి జగనన్న కాలనీ కాలనీకి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడం జరిగిందని అన్నారు. హౌసింగ్ లో నూత నంగా గృహాలు నిర్మించుకుంటున్నావారికి విద్యుత్ కనెక్షన్ కోసం ఇంటి పట్టా హౌసింగ్ లెటర్ తీసుకొని వస్తే విద్యుత్ మీటరుకు 2500 కట్టవలసిన పని లేకుండా నూతన మీటర్ కనెక్షన్ మంజూరు చేస్తామని తెలిపారు. గుమ్మసముద్రం గట్టు ప్రాంతాలలో ఆర్‌టిసి బస్సులు నిలుపుదల లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని పలువురు నాయకులు తెలిపారు. సమావేశం అగ్రికల్చర్ ఎఒ మురళీమోహన్, ఉపాధిహామీ అధికారి మంజుల, ఎంపిటిసిలు సుబ్బయ్య నాయుడు, రామ సుబ్బారెడ్డి, ఖాదర్‌వలీ, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, బడికా యలపల్లి సర్పంచ్ ఆదెప్ప గౌడ్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మీనరసమ్మ

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న డిపిఒ ధనలక్ష్మి

సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -కలకడ

మండలంలోని గ్రామ సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎంపిడిఒ సి.హెచ్.నారాయణ తెలిపారు. మండల కేంద్రమైన కలకడ ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణ తరగతులను జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామసచివాలయాలలో పంచా యతీల అభివృద్ధికి సచివాలయ సిబ్బంది సహకరించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ప్రణాళిక అభివృద్ధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి పంచా యతీ అభివృద్ధికి సచివాలయ సిబ్బంది పాటుపడాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని బాటవారిపల్లి పంచాయతీలో ఉన్న చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పండ్ల తోటలు, కూరగాయల తోటలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో నుండి చెత్తను సేకరించి షెడ్డులో వేసేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, కలికిరి మార్కెటింగ్ యార్డ్ కమిటీ చైర్మన్ రవి కుమార్ రెడ్డి, సింగల్‌విండో చైర్మన్ కమ లాకర్‌రెడ్డి, ఎంపిడిఒ సి.హెచ్.నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేలం పాటలో రూ.3.05 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - రామసముద్రం

రామసముద్రం పోలీస్‌స్టేషన్ ఆవరణములో గతంలో అక్రమ మద్యం రవాణా కేసులలో సీజ్ చేయబడిన ఒక టాటా ఎసి, ఒకఆటో, ఆరు ద్విచక్ర వాహనాలను మదనపల్లి రూరల్ సిఐ శివాంజినేయులు ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట వేశారు.ఎనిమిది వాహనాలకు రూ.3,05,030లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వేలంపాటలో ఎస్ఐ రవీంద్ర బాబు ,వేలంపాట దారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- నిమ్మనపల్లి

తవళం గ్రామంలో నెలకొన్న త్రాగునీటి కొళాయిల ఏర్పాటు సమస్యపై 12వ తేదీన ప్రజాశక్తి దినపత్రికలో వెలువడిన 'వృధాగా పోతున్న తాగునీరు' కథనంపై ఎంపిడిఒ లీలామాధవి స్పందించారు. పంచా యతీ కార్యదర్శి మారెప్పకు తాగునీటి కొళాయిలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంపి డిఒ ఆదేశాల మేరకు పంచా యతీ అధికారులు తాగు నీటి కొళాయి లను కొనుగోలు చేసి, పైప్ లైన్ ఇనుము కావడంతో సమస్య ఉన్న ప్రాంతాలలో కొళాయిలకు వెల్డింగ్ చేసి అమర్చారు. ప్రథమ ప్రాధాన్యత కలిగిన మౌలిక వసతుల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకుంటు న్నట్లు వారు తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికల్లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి మారెప్ప, ఈశ్వర్, చందు పాల్గొన్నారు.

పైప్ లైన్‌కు కొళాయిని ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వైఎస్ఆర్ క్రాంతి పతం మహిళా సంఘాలు బలోపేతమై ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు మండల సమైక్య సభ్యులు కృషి చేయాలని ఏరియా కో-ఆర్డినేటర్ గంగాధర్ తెలిపారు. బుధవారం స్త్రీశక్తి భవన్ లో మండల సమైక్య సమావేశం జరిగింది. మండలంలో మహిళా సంఘాలు, పొదుపులో బ్యాంకు రుణాలు తిరిగి చెల్లింపులు పుస్తకాల నిర్వహణ సంఘ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. మండల సమైక్య, గ్రామ సమైక్య సభ్యులకు సహకరించి మహిళా సంఘాల్లో ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సిసిలు, భవాని శంకర్, రమణ, సుబ్బారామ్, మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

రోగులకు భోజనాన్ని అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరి పాపులర్ షూకంపెనీ సిబ్బంది నవాజ్ ఆర్థిక సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ రోగులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. అభాగ్యులకు ఆసరాగా నిలిచి అండగా నిలబడదామని తెఇపారు. ఆసు పత్రిలోనే కాకుండా బయట ఎక్కడ ఎవరికి ఎలాంటి అవసరం వచ్చిన లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ముందుంటుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేయడానికి ముందుంటామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్, వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్. హరినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర, జోన్ కో-ఆర్డినేటర్ లయన్ షేక్‌చాన్ బాషా, నందిని ట్రావెల్స్ నాయక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

తనకు ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధిక ధరలతో ప్రజలనడ్డి విరుస్తున్నారని మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్లకు నేటికి జీతాలు అందడం లేదంటే ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటుతో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో జయరామ్, నాగేంద్రరెడ్డి, మన్సూర్, టిడిపి బిసిసెల్ అధ్యక్షుడు బడుగు వాసుదేవుడు, చలపతి, ఇమ్రాన్, ఫకృద్దీన్, ధర్మారెడ్డి, షఫీ నాయక్, అజంతుల్లా, ధన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొబ్బరికాయలు జాతర ప్రాంగణంలో వేలంపాట దక్కించుకున్న వారి తప్ప మిగిలిన వారు విక్రయించరాదని స్పష్టం చేశారు. విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. గంగమ్మ జాతర ఆలయ కమిటీ నిబంధన ప్రకారమే నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహకులు బి.వి.రమణారెడ్డి, పర్యవేక్షకులు జనార్ధన్, సర్పంచ్ సామల వెంకటనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ధర్మకర్తలు సుబ్బరాయుడు, సుబ్బయ్య, ఈశ్వరయ్య, ఆంజనేయులు, రాచరాయుడు పాల్గొన్నారు

మహిళలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని (మెప్మా) సిటీ మిషన్ మేనేజర్ రాజేశ్వరి అన్నారు. బుధవారం పట్టణ పేదరిక సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు నెలసరి ఋతుస్రావం, వ్యక్తిగత పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. నెలసరి సమయంలో కూడా ఎటువంటి ఇబ్బందులు రావడం జరగదని చెప్పారు. మహిళలకు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో సిఒలుయల్, భాస్కర్, వాణిశ్రీ, ఆర్‌పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

హెచ్.చెర్లోపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.చెంగల్ రాజు ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెంగల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శి పి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధి రోహించాలని సూచించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు సూర్య రావు, శ్రీ క్రిష్ణమరాజు, గంగయ్య, జనార్ధన్, రాజశేఖర్, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంపై అవగాహన

ప్రజాశక్తి - పుల్లంపేట

పుల్లంపేట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత , ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వంట ఏజెన్సీలకు, ప్రధానోపాధ్యాయులకు ఎంఇఒ రంగనాథయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం భోజనం చేయాలని తెలిపారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించకపోతే ఏజెన్సీ, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు ఉంటాయని ఎంఈఓ పేర్కొన్నారు. హాజరు పట్టిక ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని అన్నారు. రేషన్‌షాప్‌లో విద్యార్థులకు ఇచ్చే బియ్యం వేరుగా ఉంటాయని అవి మాత్రమే తీసుకోవాలని తెలియజేశారు. మన ఇంట్లో ఎలా భోజనం చేసు కుంటామో అదేవిధంగా విద్యార్థులకు కూడా రుచికరమైన భోజనం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహకుమార్, ఎంపిడిఒ ప్రకాశం, ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీ సభ్యులు పాల్గొన్నారు.

మామిడి తోటను సందర్శించిన తమిళ రైతులు

ప్రజాశక్తి-కె.వి.పల్లి

తమిళనాడు రాష్ట్రం నమ్మక్కల్ జిల్లాకు చెందిన 20 మంది రైతులు ఆత్మఃశాఖ ద్వారా మండలంలోని నూతన కాలువ గ్రామానికి చెందిన రైతు శివకుమార్ మామిడి తోటను సందర్శించారు. కలికిరి కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రైతులు ప్రకృతి వ్యవసాయ విధి విధానాలను రైతును అడిగి తెలుసుకున్నారు. పీలేరుకు చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషావలి ఆధ్వర్యంలో రైతు గత నాలుగు సంవత్సరాలుగా జీవ రసాయన ఎరువులను, పురుగుమందులను తయారుచేసిన అనిమల్ ద్రావణాన్ని ఉపయోగించి పండిస్తున్నానని తెలిపారు. అన్ని రకాల తెగుళ్లను పురుగులను సమర్థవంతంగా అరికట్టాలని తాను పండించిన మామిడిని సిసిడి ఎన్‌జిఒ ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి చేశానని రైతులకు వివరించారు. అలాగే పోషకాలకు గాను పచ్చ రొట్ట ఎరువుతో పాటు నవధాన్యాలు చల్లి చేస్తారని వివరించారు. కార్యక్రమంలో నమక్కల్ జిల్లా ఆత్మ బిటిఎం శ్రీనివాసులు, కలికిరి కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసులు, సిసిడి ఎన్‌జిఒ భాస్కర్ రెడ్డి, రైతు శివకుమార్ , రైతులు పాల్గొన్నారు.

వేలంలో రూ.32.46 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

అనంతపురం గ్రామంలో 2023 ఫిబ్రవరి20 నుంచి 22 వరకు జరిగే గంగమ్మ జాతరకు సంబంధించిన తలనీలాలు, కొబ్బరికాయలు, టోల్గేట్ ఆదాయం 32 లక్షల 46 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామల నర్సింహారెడ్డి, ఇఒ రవీంద్ర తెలిపారు. బుధవారం గంగమ్మ జాతర ఆలయంలో వేలంపాట నిర్వహించారు. టెంకాయలు పూజా సామాగ్రి రూ.706000, టోల్గేట్ రూ.51,5000, తలనీలాలు వాయిదా పడింది. విడిదినాలకు సంబంధించి టెంకాయలు పూజా సామాగ్రి రూ.60,1000, తలనీలాలు రూ.60,5000, రూ.టోల్గేట్ ఐస్ క్రీమ్ రూ.92000, పూలదండలు రూ.240000, రూ.షామియాన్ సప్లై రూ.4,57000 మొత్తం రూ.32,46000 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ.7,92000 లక్షల రూపాయలు ఆదాయం ఎక్కువ వచ్చినట్లు పేర్కొన్నారు.

భూరక్ష పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలని బి.కొత్తకోట తహశీల్దార్ ధనుంజయులు అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షపథకంపై విఆర్‌ఒలు, గ్రామ సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వ్యవసాయ అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎఆర్‌ఐ, ఎండిఎస్‌లకు ఎఫ్ పిఒఎల్‌ఆర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలకు చెక్ పెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్ ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగా భూములకు రీసర్వే నిర్వహించి, భూములను డిజిటలైజేషన్ చేసి,సంబంధిత రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందజేయాలని అన్నారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఏవైనాసమస్యలు తలెత్తితే ఉన్నతా ధికారులను సంప్రదించాలని తెలిపారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

ప్రజాశక్తి -ములకలచెరువు

అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దేవులచెరువు పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసు కున్నారు. వైఎస్ఆర్ చేయూతతో మహిళల భవిష్యత్తు మారు తోందని అన్నారు. పభుత్వం ఏటా అందిస్తున్న రూ.18,750 లుతో వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవన విధానాలను మెరుగుపరుచు కుంటు న్నామని మహిళలు తెలిపారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అంద కుంటే నేరుగా గ్రామసచివాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్య క్రమంలో జెడ్‌పిటిసి మోహన్ రెడ్డి, ఎంపిపి సాయిలీల ఉమామహేష్, తహ శీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ అశ్విని, సర్పంచులు ప్రభావతి చక్రపాణి నాయుడు, కేశవరెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపి టిసిలు, జెడ్‌పిటిసిలు, మండల అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ సౌజన్యకు 'కొరముట్ల' నివాళి

ప్రజాశక్తి -రైల్వేకోడూరు

అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ సౌజన్య మృతదేహానికి బుధవారం ఎమ్మెల్యే కొరముట్ల నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట రైతు సలహా మండలి జిల్లా చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయిలు ఉన్నారు. మృతులు డాక్టర్ సౌజన్య భర్త విశ్రాంత డిప్యూటీ డి ఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ బోనాసి వెంకట సుబ్బయ్య ను ఓదార్చారు. **పంతగాని నివాళి :** డాక్టర్ సౌజన్య ఉపాధ్యాయానికి టిడిపి సంస్కృత సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్ కుమార్ నివాళులు అర్పించారు.

గడ్డి కత్తిరించే యంత్రాలు పంపిణీ

ప్రజాశక్తి -కలికిరి

పశువులకు గడ్డి కత్తిరించే యంత్రాలను స్థానిక మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ప్రాంతీయ పశు వైద్యశాలలో రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ ద్వారా పశువుల పెంపకం దారులకు ప్రభుత్వం అందజేస్తున్న యంత్రాలను స్థానిక ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జెడ్‌పిటిసి పద్మజా వర్ధన్ ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి వెంకటముని నాయుడు యంత్రాలను పాడి రైతులకు అందజేయడం జరిగింది. వీటి ధర 33,970,00 అందులో సబ్సిడీ13,588,00 పోగా మిగిలిన 20,382,00 రూపా యలను డిడి ద్వారా చెల్లించాలని తెలిపారు. మండలంలోని పశువుల పెంపకం దారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడ్డి కత్తిరించే యంత్రాల ద్వారా పశువులకు పశుగ్రాసం వేయడం వలన అధిక పాల దిగబడి, కొవ్వు శాతం పెరిగి పశువులు శక్తివంతంగా ఉంటా యని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చదివే సతీష్ రెడ్డి, రత్న శేఖం రెడ్డి, పశు వైద్యాధికారులు డాక్టర్ గిరిధర్‌రెడ్డి, ఆనంద, పశుసంవర్ధక సహా యకులు సహదేవ రెడ్డి రాజకుమార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీయాలి

ప్రజాశక్తి-పీలేరు

క్షేత్రస్థాయి నుంచి యువతలోని ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీసి, వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా నెహ్రూ యువ కేంద్రం పని చేస్తోందని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర సంచాలకులు ఏ.ఆర్. విజయ రావు తెలిపారు. నెహ్రూ యువకేంద్ర స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక భారతి డిగ్రీ కళాశాలలో ఇంటెన్సివ్ వాలంటీర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ మాట్లాడుతూ వాలంటీర్ల ఎన్రోల్మెంట్ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీయడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యకర్తగా నమోదు చేసుకున్న సభ్యులు తదుపరి రాష్ట్ర, కేంద్ర యువజన కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని, అంతేకాకుండా వివిధ ఉపాధి అవకాశాలు కూడా పొంద వచ్చని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన అధికారి బి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వాలంటీర్‌గా నమోదు చేసుకొని తమ సేవలను అందించిన యువతకు ధ్రువపత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువ కార్యకర్తలు నాగరాజ్, జ్యోత్స్నా లతో పాటు సుమారు 200 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ లీలా మాధవి

చెత్త నుండి సంపదను సృష్టించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి -నిమ్మనపల్లి

గ్రామాల నుండి చెత్తను సేకరించి ఎరువులను తయారు చేసి సంపదను సృష్టించాలని ఎంపిడిఒ లీలా మాధవి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలోని ప్రతి పల్లె నుండి పారిశుధ్య కార్మికులు రోజు చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని అన్నారు. సేకరించిన చెత్త నుండి తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. వేరు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో ఎరువులను తయారు చేసి రైతులకు విక్రయించాలని సూచించారు. సంపద తయారీ కేంద్రాల వద్ద ఆకుకూరలును, కూరగాయలను సాగుచేసి వాటిని స్థానికంగా విక్రయించాలని తెలిపారు. తద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగించాలని పేర్కొన్నారు. సంపదను సృష్టించే బాధ్యతను పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా తీసుకోవాలని, అందుకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మారప్ప, గిరిధర్ నాయక్, వెంకటరమణారెడ్డి, లోకేశ్వరి, గాయత్రి, మంజుల, నాగమల్లి, ఎర్రమలయ్య నాయుడు, సరస్వతి, మంజునాథ్, రాజేష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న సర్పంచ్

'భోజనం' నాణ్యతగా ఉండాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ ఉన్నత పాఠశాలను సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలలను, మరుగుదొడ్లను చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత గురించి ఆరా తీశారు. నాడు-నేడు పనుల స్థితిగతుల గురించి అధ్యయనం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందించాలని తెలిపారు. బియ్యం, గుడ్లు తదితర వాటి గురించి ప్రధానోపాధ్యాయులును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకున్నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలకు విద్యార్థులకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారులకు చేరవేసి తగిన సహాయ సదుపాయాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన విజయసాగర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు మూలస్తం భాలని చిత్తశుద్ధితో, ఐకమత్యంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సూచించినట్లు మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యద్దల విజయ సాగర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని చంద్ర బాబునాయుడు స్వగృహంలో లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా లోకేష్ తనకు పలుసూచనలు చేశారని, కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్య పడవద్దని పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారని తెలిపారు. జిల్లా కేంద్రం విషయంలో డివిజన్ కేంద్రమైన రాజంపేటకు ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు. రాజంపేటలో భూకబ్జాలు పెరిగిపోయాయని అధికార పార్టీ నేతలు కొండలకు గుండుకొట్టి మట్టి తరలించి, చదునుచేసి ప్రభుత్వ భూములు ఆక్రమించడం వల్ల క్రింది స్థాయి అధికారులు బలవతున్నట్లు ఆయన దృష్టికి తీసుకపోయానని చెప్పారు.వైసిపి నాయకులు భూ అక్రమాలకు పాల్ప డుతూ దర్జాగా తిరుగుతున్నారని పేర్కొన్నారు. నాయకుల స్వార్థం కోసం అన్నమయ్య ప్రాజెక్ట్‌ను తెంచారని ఏడాది కాలం పూర్తయినా బాధితులకు న్యాయం జరగ లేదని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులందరిని ఆదుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యకర్తలు సన్నదం కావాలని, ప్రజల కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

లోకేష్ కు పుష్పగుచ్ఛం అందిస్తున్న విజయసాగర్

క్రైం కార్నర్

నాటు సారా నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-కలకడ

నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దిగుతాండ పంచాయతీ దిగుతాండాకు చెందిన రామచంద్ర నాయక్ కుమారుడు చంద్రశేఖర్ నాయక్ అక్రమంగా నాటు సారా తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో20 లీటర్ల నాటు సారాను చంద్రశేఖర్ సరిమడుగు వైపు తీసుకెళుతుండగా పట్టుకొని స్వాదీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ రమేష్, ఖలీల్, శ్రీనివాసులు, అశోక్ పాల్గొన్నారు.

నాటుసారా నిందితుడితో పోలీసులు

పోలీసుల అదుపులో ద్విచక్ర వాహనాల నిందితుడు

ప్రజాశక్తి- పెద్దమండ్యం

మండలం లోని ముసలికుంట గ్రామ పంచాయతీ దామ్లా నాయక్ తండాకు చెందిన బి.వెంకటరమణ నాయక్ కుమారుడు బుక్కే రాజునాయక్ (20) ద్వి చక్ర వాహనాలు చోరీ కేసులో అదుపులోకి తీసుకున్నారు. పెద్దమండ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది కథనం మేరకు ఇతని దగ్గర నాలుగు ద్వి చక్ర వాహనాలు అదుపులోకి తీసుకున్నామని, ఇంకా ఏమేమి వాహనాలు , వస్తువులు ఉన్నాయో సమాచారం తెలియాల్సి ఉందని అన్నారు. రాజు నాయక్ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని అన్నారు.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No: 128/2020
బండారు పెద్ద సుబ్బరాయుడు తండ్రి లేట్ వెంకట సుబ్బయ్య, మన్నూర్ గ్రామం మరియు పోస్ట్, రాజంపేట టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది
వర్సెస్
మంచా సుబ్బయ్య తండ్రి నరసింహులు, ఇంటి నెంబర్ 5/146, కె.సి సముద్రం గ్రామం, కొండూరు పోస్ట్, పెనగలూరు మండలం, అన్నమయ్య జిల్లా. ...ప్రతివాది
ప్రతివాదికి సమను
పై తెలిపిన వాది, ప్రతివాది అయిన మీ పై ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు కేసు 23.12.2022న వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా గాని, పై తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్ట్ లో హాజర్తై, జవాబు దాఖలు చేసుకోవలెను. అట్లు తప్పిన యెడల, మీ నుండి ఎలాంటి జవాబు లేదని భావించి, మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.
//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//
ఎస్. కృష్ణ కుమార్,
ఎస్. గిరీష్ కుమార్,
న్యాయవాదులు, రాజంపేట.

మహారాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.A. No 404/2022
I.A. No 405/2022
In
O.S.No: 25/2019
ఊటుకూరు సుబ్బారెడ్డి. ...పిటిషనర్/వాది
వర్సెస్
కోమటిరెడ్డి మల్లేశ్వర్ రెడ్డి. ...రెస్పాండెంట్/ ప్రతివాది
దావా సమను
పై తెలిపిన వాది ప్రో నోట్ బాకీ వసూలు నిమిత్తం ప్రతివాది అగు నీపై పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు.పై తెలిపిన I.A. లనందు విచారణ నిమిత్తము పై కోర్టు నందు మీ హాజరు నిమిత్తం 20.12.2022వ తేదీన వాయిదా కలదు. మీరు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మనవి చేసుకోగలరు. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్ //
నాగేశ్వర్.వి.చౌదరి, నలికిరి రెడ్డెయ్య
వాదిపరం అడ్వకేట్స్, రాజంపేట.

www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 15 డిసెంబర్ 2022
5
వైఎస్ఆర్

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

కడప అర్బన్ : నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో బుధవారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సురేంద్రనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువును ఇష్టంతో అభ్యసించాలని, అందరితో కలిసి మెలిసి ఉంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాట్లాడుతూ జూనియర్స్, సీనియర్స్ అనే భేదం లేకుండా స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. విద్యార్థులు గొప్ప లక్షణాలు కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఒక లక్ష్యాన్ని సాధించాలన్నారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు రూపొందించిన పలు స్టాల్స్‌ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు సినీ, జానపద, సంగీత పాటలపై చేసిన డాన్సులు ఎంతో ఆకట్టుకున్నాయి.

‘అన్నమయ్య’కు అనుమతులు

- జిఒఆర్‌టి నెంబర్-2076 జారీ
- రూ.787.77 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం
- వారం రోజుల వ్యవధిలో టెండర్లు!

వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు అన్నమయ్య రిజర్వాయర్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. గత ఏడాది నవంబర్ 19వ తేదీ జవాద్ తుఫాన్ ధాటికి అన్నమయ్య రిజర్వాయర్ మట్టికట్ట పూర్తిగా తెగి పోవడంతో నామరూపాలు లేకుండా పోయిన సంగతి తెలిసిందే. రిజర్వాయర్ దిగువభాగంలోని పులపత్తూరు, మందపల్లి, రామచంద్రాపురం, గుండ్లూరు, తోగూరుపేట, శేషమాంబపురం గ్రామాలు వరద నీటిలో చిక్కుకు పోయిన ఘటనలో 39 మంది మనుషులు, వందలాది పశు, ఆస్తి నష్టాలు వాటిల్లిన సంగతి తెలిసిందే. జిల్లా నీటిపారుదలశాఖ, విజయవాడకు చెందిన హైడ్రాలజీ, డిజైనింగ్, ఇతర విభాగాలకు సంబంధించిన ఇంజినీరింగ్ నిపుణులు, ఉన్నతాధికారులు పలు మార్లు పరిశీలించారు. అనేక వడపోతల తర్వాత ఓ ప్రయివేటు ఏజెన్సీ సహాయంతో ప్రతిపాదనలు తయారు చేయించారు. అనంతరం జిల్లా నీటి పారుదలశాఖ రూపొందించిన రూ.787.77 కోట్ల ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రివర్స్ టెండరింగ్ అనంతరం జ్యుడీషియల్ రివ్యూ వివరి దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం జి.ఒ ఆర్‌టి నెంబర్-2076ను జారీ చేసింది. అన్నమయ్య రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో కాంక్రీట్‌తో నిర్మించడంతోపాటు 10 గేట్ల ద్వారా ఐదు లక్షలకుపైగా వరద డిశ్చార్జ్ సామర్థ్యంతో నిర్మించనున్నారు. వారం రోజుల వ్యవధిలో జిల్లా నీటిపారుదలశాఖ టెండర్ల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. తాజాగా జారీ చేసిన జిఒలో రెండేళ్ల వ్యవధిలో కాంక్రీట్‌తో రిజర్వాయర్‌ను పూర్తి చేయడానికి సంబంధించిన గైడ్‌లైన్స్ విడుదల చేసింది.

సర్వరాయసాగర్ పనులకు కసరత్తు

- త్వరలో రూ.212 కోట్లతో టెండర్లు
- 750 ఎకరాల భూసేకరణ అవార్డ్
- 35 వేల ఎకరాలు సాగులోకి?



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు సర్వరాయసాగర్, వామికొండ రిజర్వాయర్ పెండింగ్ పనుల్లో కదలిక వచ్చింది. 2017లో కాంట్రాక్టర్ల మధ్య వివాదాలు తలెత్తడంతో సర్వరాయసాగర్ పనులు 35 శాతం, వామికొండసాగర్ 15 శాతం మేరకు నిలిచి పోయిన సంగతి తెలిసిందే. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి సర్కారు పెండింగ్ పనుల నిర్వహణకు నడుం బిగించింది. అనంతరం తలెత్తిన కరోనా మహమ్మారి కారణంగా ఆచరణకు నోచుకోలేదు. జిల్లా సాగునీటి పారుదల శాఖ రూ.212 కోట్లతో కూడిన ప్రతి పాదనలను అందజేసింది. సర్వరాయసాగర్‌కు రూ.16 కోట్లు, వామికొండ బ్యాలెన్స్ పనులకు రూ.10 కోట్లు, రిజర్వాయర్ లీకేజీ పనులకు రూ.11 కోట్లు వేర్వేరుగా కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసి టెండర్ల నిర్వహణకు ఆమోదం తెలిపింది. జిల్లా నీటిపారుదల శాఖ టెండర్ల నిర్వహణకు కసరత్తు చేసింది. దీనికి 750 ఎకరాల భూసేకరణ అంశం తుది అవార్డ్ దశలో చేరుకుంది. సుమారు రూ.45 కోట్ల మేర చెల్లింపులు చేయడమే ఆలస్యమని తెలుస్తోంది. సర్వరాయసాగర్, వామికొండ రిజర్వాయర్ పెండింగ్ పనులకు మోక్షం కలిగే అవకాశం కనిపిస్తోంది. ఏదేమైనా రిజర్వాయర్ల పెండింగ్ పనులను పూర్తి చేయడం వల్ల 35 వేల ఎకరాలు ఆయకట్టు సాగులోకి వచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు.

భారాలు మోపడం తగదు : సిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

పట్టణ ప్రాంతాల్లో నీటి మీటర్ల పేరుతో భారాలు మోపడం తగదని సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామమోహన్ విమర్శించారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సైతం అమలు చేయని నీటి మీటర్లను మన రాష్ట్రంలో అమలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో ప్రజల మీద పెద్ద ఎత్తున భారాలు మోపుతున్నారని, మళ్లీ నీటి మీటర్ల పేరుతో ప్రతి ఇంటికీ అదనపు భారం మోపడం దుర్మార్గమన్నారు. నగర పాలక సంస్థ చెత్త పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు చెత్త పన్ను, ఆస్తి పన్ను, నీటి పన్ను ఇలా రకరకాల పేర్లతో భారాలు వేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించేందుకు శ్రీకాకుళంలో ప్రయోగం చేశారని, దీన్ని రాష్ట్రమంతా అమలు చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. విజయవాడ మధురానగర్‌లో నీటి మీటర్లను బిగించి పరిశీలన చేస్తున్నారని, దీన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సెల్‌ఫోన్ రీఛార్జ్ లాగా నీటిని కూడా డిజిటల్ మీటర్ల ద్వారా వసూలు చేస్తే ఇది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న సాధారణ, మధ్యతరగతి ప్రజానీకం మీద తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పట్టణ ప్రాంతాల్లో నీటి మీటర్ల పేరుతో భారాలు మోపే విధానాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీటి మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని, ఆ పోరాటాలకు నగర ప్రజానీకం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, కమిటీ సభ్యులు ఓబులేసు, పార్టీ శాఖ కార్యదర్శి ఎం. వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రామమోహన్

జిఒలోని లోపాలు సవరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

బదిలీలకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 187లోని లోపాలను సవరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదనవిజయ కుమార్, పాలెం మహేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేసిందని, ఉత్తర్వులు జారీ చేసే ముందు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా ఇవ్వడం వల్ల ఉత్తర్వులు లోప భూయిష్టంగా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులకు నష్టం కలిగించే అంశాలను సవరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం తక్షణం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి బదిలీ ఉత్తర్వులలో సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2020 బదిలీలకు సంబంధించి ఇచ్చిన జీవో నంబర్ 54లో పేర్కొన్న ప్రిఫరెన్షియల్, స్పెషల్ పాయింట్స్ కేటగిరీలు అన్నీ యధాతథంగా కొనసాగించాలన్నారు. రీ-అపార్షన్మెంట్ ఏ విధంగా జరిగినా నష్టపోయిన టీచర్స్‌కు 5 పాయింట్లు కేటాయించాలని కోరారు. 2021లో రీ అపార్షన్మెంట్ వల్ల బదిలీ అయ్యి మళ్లీ రీఅపార్షన్మెంట్‌కు గురి అయిన వారికి గతంలో పని చేసిన పాఠశాల పాయింట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దావుద్దీన్, నగర ప్రధాన కార్యదర్శి కరీముల్లా, నాయకులు కిరణ్ కుమార్, సి.వి.రమణ, శివ శంకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీరాజ

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

కడప : ఎన్‌సిసి క్యాడెట్లు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలని 30వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ విబోర్ గుప్తా పేర్కొన్నారు. నగరంలోని తెలుగుగంగ కాలనీలో నిర్వహిస్తున్న ట్రైనింగ్ క్యాంప్‌లో భాగంగా బుధవారం విద్యార్థుల మానసిక వికాసంపై వ్యక్తుల మానసిక సమస్యల సలహాదారు సునీతచే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరూ చరవాణిలకు బానిసలై మానవ సంబంధాలను మరచిపోతున్నారని, చిన్న ఒత్తిళ్లకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ప్రతి సమస్యకూ పరిష్కార మార్గం ఉంటుందని గమనించాలని అన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ తాప, ఎన్‌సిసి అధికారులు పాల్గొన్నారు.

మెరుగ్గా ప్రభుత్వ పథకాలు

కడప : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మరింత మెరుగ్గా అందించాలనే తపనతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్. షాబాన, డివిజన్ ఇన్‌చార్జ్ షేక్. కమాల్ బాషా ఆధ్వర్యంలో అక్కాయపల్లి సచివాలయం- 2 పరిధిలోని రకీబ్ షావలి దర్గా, రామకృష్ణ స్కూల్ వద్దనున్న పలు వీధుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా వీధుల్లోని ప్రతి ఇంటికీ తిరిగి లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, డిఇ వేణుగోపాల్, వైసిపి నాయకులు మాసీమ బాబు, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్‌ఆర్‌ఐ తోట కృష్ణ, తుమ్మలకుంట శివ శంకర్, దాసరి శివ, పసుపులేటి మనోహర్, సయ్యద్ హాజరత్ పీరన్ (మున్నా), నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

కడప : మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ కె.సుబ్రహ్మణ్యం వాహనదారులకు సూచించారు. ఆర్‌ఆర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసు వద్ద వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ కరపత్రాలను అందజేశారు. యుఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీక్ కాన్ మాటాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని చెప్పారు. కార్యక్రమంలో రాయల్ కరీముల్లా సేవా సమితి నాయకులు కరీముల్లా, ఎల్ఐసి నాయకులు లియాఫీ, నరసింహ, చంద్రశేఖర్, ఉదయ భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలించిన మేయర్

కడప : ఈ నెల 17న నగరంలోని పాత రిమ్స్‌లో నిర్వహించబోయే బిసి భవన్ శంకుస్థాపన, బహిరంగ సభ స్థలాన్ని బుధవారం వైసిపి జిల్లా అధ్యక్షులు, మేయర్ సురేష్‌బాబు, ఎంఎల్‌సి రమేష్‌బాబు పరిశీలించారు. శంకుస్థాపన, బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో బిసి నాయకులు, వైసిపి నాయకులు శివకేశవ, ఎల్లారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అంధ పాఠశాలలో సెమీ క్రిస్మస్

కడప : వైసిపి నాయకులు సంపత్, చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బ్లైండ్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కే. సురేష్ బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులతో కలిసి సెమీ క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. అక్కడున్న పిల్లలకు కేకును తినిపించారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బ్లైండ్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ

కడప : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార నిమిత్తం ఈనెల 15న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఇ మునిశంకరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 08562-242457కు ఫోన్ చేయాలన్నారు.

జగనన్న కాలనీలో నిల్వ ఉన్న నీటిని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

నీట మునిగిన జగనన్న కాలనీ

ప్రజాశక్తి-చెన్నూరు

బలిసింగాయపల్లి పంచాయతీలోని కనపర్తి వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీ పునాదులు పూర్తిగా నీటిలో మునిగిపోయ్యాయని, ఇలాంటి ప్రాంతంలో పక్కాగృహాలు నిర్మించడం మండల ప్రజలు చేసుకున్న కర్మ తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. బుధవారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీ లే అవుట్లను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు పక్కా గృహాలు మంజూరు చేశారని చెప్పారు. ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా లోతట్టు ప్రాంతంలో పునాదులు నిర్మించడంతో వర్షపు నీరు చేరిందని చెప్పారు. మండల రెవెన్యూ పరిధిలోని రుద్రభాతిపేట వద్ద ఇళ్ల నిర్మాణాలకు అనువైన ప్రాంతమని అక్కడ ఏర్పాటు చేసింటే బాగుండేదని తెలిపారు. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అదే పేద ప్రజలను నీళ్లలో ముంచేందుకు ప్రయత్నం చేస్తుందని వారన్నారు. జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభం నేలకొరుగుతున్నాయని, ప్రజలకు నివాసం నిర్మించినట్లయితే ప్రమాదం నిలయంగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఇంద్ర రెడ్డి శివారెడ్డి, రైతు నాయకులు గుమ్మల మల్లికార్జున రెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, కల్లూరు ఓబుల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆటో బాబు, షబీర్, గౌస్ పీర్, రామ్మూర్తి రెడ్డి, లేవా శివారెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్

ప్రజాశక్తి - కడప

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, సిబ్బంది

రాష్ట్రస్థాయి వాసరచన పోటీలలో ద్వితీయ బహుమతి అందుకున్న ప్రభుత్వ పురుషుల కళాశాల విద్యార్థి జే. అబిరామ్‌ను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి, రవీంద్రనాథ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. చెన్నకేశవరెడ్డి, కళాశాల అధ్యాపకులు అభినందించి, షీల్డ్‌ను అందజేశారు. భారత స్వాతంత్ర్య అమృతోత్సవాలను పురస్కరించుకుని సంస్కారభారతి, ఆంధ్రప్రదేశ్ శాఖ వారు ‘తెలుగు సాహిత్యంపై జాతీయోద్యమ ప్రభావం’ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతిగా రూ. 2 వేలు అందుకున్నాడు.

పోలీస్ సిబ్బందికి నగదు రివార్డు

ప్రజాశక్తి కడప అర్బన్

ప్రకాష్ నగర్‌కు చెందిన కార్తీక్ అనే బాలుడి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందిని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం అందుకున్న వెంటనే వేగంగా స్పందించి ఉన్నతాధికారులను అప్రమత్తం చేయడంతో పాటు బ్లూ కోల్ట్స్, రక్షక్ లను రంగంలోకి దించి పలు ప్రాంతాల్లో ఏక కాలంలో గాలింపు చర్యలు చేపట్టి బాలుణ్ణి గుర్తించి ప్రాణాలు కాపాడి ప్రజల్లో పోలీస్ శాఖ పై ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచారన్నారు. ముున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

నవరత్నాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని బద్వేల్ ఎంఎల్ఎ డాక్టర్ సుధా, ఎపి రాష్ట్ర పంచాయతీ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంచాయతీలోని సచివాలయం -1 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా అని లబ్ధిదారులను ఆరా తీశారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఎంపిడిఒ నూర్జహాన్, తహశీల్దార్ విజయకుమార్, ఎఎస్ఐ నాగయ్య, ఉప ఎంపిపిలు, సి.ఎ. బాష, చెన్ను రాజశేఖర్ , మండల కో ఆప్షన్ సభ్యుడు అల్లా , జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ సుధా, నాగార్జునరెడ్డి

17న బిసి భవన్ శంకుస్థాపన

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న రూసూల్

నగరంలోని పాతరిమ్స్ వద్ద బిసి భవన్ ఏర్పాటుకు నిర్వహించే భూమి పూజ జయప్రదం చేయాలని నూర్‌బాష్ దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా కోరారు. బుధవారం ఎంబిసి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతున్న నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర, వైస్సార్ జిల్లా కేంద్ర భవనం కోసం పాత రిమ్స్‌లో సిఎం జగన్ మోహనరెడ్డి 20 సెంట్లు స్థలం కేటా యించారని చెప్పారు. కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్‌రెడ్డి, ఎంపీ నిధుల నుంచి రూ. 5 కోట్ల, 70 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఈ నెల 17 ఉదయం 10 గంటల కు ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎంఎల్ఏరవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన, బీసీ సభ ఉంటుందని తెలిపారు. జిల్లా లోని నూర్ బాష్ దూదేకుల, బీసీ సోదరులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షులు పగిడాలా పెద్దన్న, జిల్లా అధ్యక్షులు కె.మహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూరు కుళాయిప్ప, జిల్లా కోశాధికారి సిద్దయ్య, సాయి, ఉస్సేన్ పీరా , ఉస్సేన్ అలీ బాషా పాల్గొన్నారు.

మాట తప్పి మడమ తిప్పిన జగన్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇదేంకర్మ కార్యక్రమంలో హరిప్రసాద్

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, కనుచూపు మేరలో అభివృద్ధి కనపడడం లేదని, హామీల విషయంలో మాట తప్పి మడమ తిప్పిన జగన్ పాలనను పక్కనపెట్టి, ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్ విమర్శించారు. బుధవారం నగరంలోని 23వ డివిజన్ నాగరాజుపేటలో డివిజన్ యూనిట్ ఇన్‌ఛార్జి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తానే నిరుద్యోగ వ్యవస్థ నిర్మూలిస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకులతో పాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగడం లేదని, ప్రజలందరూ ఓటు వేసి గెలిపించినందుకు ఇదేం కర్మ రా బాబు అంటూ తల పట్టుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 23 డివిజన్ ఇంచార్జ్ దండు అనిల్ కుమార్, యూత్ నాయకుడు రవి శంకర్, దండు అశోక్ కుమార్ ప్రధాన కార్యదర గాలి రామయ్య, ప్రధాన కార్యదర్శి మైనార్టీ ఉపాధ్యక్షుడు అమీర్ బాష, కన్నా, సాయి, జగన్, హర్ష, భారత్, డివిజన్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రక్తం అందక ఏ ఒక్క ప్రాణమూ పోకూడదు

ప్రజాశక్తి - కడప అర్బన్



రక్తదానం చేస్తున్న పవన్ కుమార్

రక్తం అందక ఏ ఒక్క ప్రాణమూ పోకూడదని బ్లడ్ టు లివ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పట్టుపోగుల పవన్‌కుమార్ పేర్కొన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా కడప రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో 25వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రక్తదానం కుటుంబ సంప్రదాయం కావాలన్నారు. పుట్టినరోజులు,పెళ్లి రోజులు,శుభకార్యాల రోజులలో బ్లడ్ బ్యాంక్‌కు స్వచ్ఛందంగా వెళ్లి ఆరోగ్యవంతులు రక్తదానం చేసి వెలకట్టలేని ప్రాణాలను కాపాడాలన్నారు. రక్త కొరతలేని సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలన్నారు. మానవత్వం చూపే గొప్ప మార్గం రక్తదానమని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యంగా ఉన్న యువతి, యువకులు 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. 25వ సారి రక్తదానం చేయడం తనకు చాలా సంతృప్తిగా ఉందన్నారు. కార్యక్రమంలో పవన్ సతీమణి ఆశాజ్యోతి, కుమారులు శంకర్ చైతన్, గౌతమ్ కృష్ణ, మిత్రులు మాధినేని నిత్యా, తేజ,సాయి, రిమ్స్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి- కడప అర్బన్

మున్సిపల్ కార్మికుల పట్ల కమిషనర్, పాలకవర్గం నిర్లక్ష్యం వహించడం తగదని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి, కమిటీ సభ్యులు ఇక్కడి ప్రకాష్ అన్నారు. బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థ చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి కారుణ్య ద్వారా ఉద్యోగం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో 11వ పిఆర్‌సి ప్రకారం దాదాపు రూ.30వేలు చెల్లించాల్సి ఉండగా రూ.15వేలు, రూ. 18,500ను నామ మాత్రపు జీతాలు ఇస్తున్నారని విమర్శించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఎంప్లాయిస్ సైట్ లో చూపిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమ్మఒడి, విద్య దీవెన వర్తింపచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను క్లాప్ ఆటోలకు లోడర్లుగా వెళ్లమని చెప్పడం దారుణమని పేర్కొన్నారు. నెలసరి సమస్యలు, ఆపరేషన్ అయినా వారు, వయస్సు దాటిన వారు ఉన్నారని తెలిపారు. క్లాప్ డ్రైవర్లకు పెండింగులో ఉన్న వేతనాలు ఇవ్వాలని, కోవిడ్-19 సిబ్బందికి ఇఎస్ఐ, పిఎఫ్ ఖాతాలో డబ్బులు జమచేయాలని, బ్యాంకు ద్వారా జీతాలు చెల్లింపు చేయాలని, పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చలికాలంలో మంచు కురుస్తుంనున తెల్లవారు జామున 5.20 నిమిషాలకు మస్టర్ సమయ విధానం సడలించాలన్నారు. గతంలో బాలసుబ్బమ్మ అనే కార్మికురాలు బై పాస్ రోడ్డులో లారీ యాక్సిడెంట్‌లో చనిపోయారని చెప్పారు. సచివాలయ సెక్రటరీ లు కమి షనర్ పేరు చెప్పి కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. వీరి పద్ధతి ని మార్చుకోవాలని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

జోన్-4 పరిధిలో రీ కౌన్సెలింగ్

ప్రజాశక్తి - కడప సిటీ

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

ఎంఎల్‌హెచ్‌పి (మల్టీలెవల్ హెల్త్ వర్సస్ ప్రొవైడర్స్) ఉద్యోగుల బదిలీల రీ కౌన్సెలింగ్ బుధవారం స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయంలో నిర్వహించారు. రాయలసీమలోని కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించి సుమారు 350 మందికి కౌన్సెలింగ్ నిర్వహించామని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరి తెలిపారు. ఎక్కువ మంది ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులు యధాస్థానాన్నే కోరుకున్నారన్నారు. బదిలీలు అయిన వారందరికీ ఆర్డర్ కాపీలు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ పత్తికొండ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్‌లు రాఘవేంద్ర, బత్తినయ్య, అథావుళ్ళ, రామాంజనేయులు, కరుణాకర్, ఆర్‌డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - కడప



రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకుంటున్న విశ్వేశ్వరరెడ్డి

షిరిడి సాయి ఎలక్ట్రికల్స్‌కు నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు లభించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా అవార్డును షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. విశ్వేశ్వరరెడ్డి, డైరెక్టర్ ఎన్. వంశీకృష్ణ అందుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్ కేటగిరీలో షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు జాతీయ స్థాయి అవార్డు దక్కింది. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ ఉత్పత్తి చేసిన ఎస్ఎస్ఈఎల్ 25 కెవి 5 స్టార్ రేటింగ్ మోడల్ ట్రాన్స్‌ఫార్మర్‌కు జాతీయ అవార్డు వచ్చింది.

జిల్లా స్థాయికి పది ప్రాజెక్టులు ఎంపిక

కడప అర్బన్ : మండల స్థాయి సైన్స్ ఫెయిర్ విభాగాలలో 10 ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. హెల్త్ అండ్ క్లీన్ నెస్, మ్యాథమెటికల్ మోడలింగ్, ఎన్విరాన్‌మెంటల్ అండ్ క్లైమేట్ చేంజెస్, సాఫ్ట్‌వేర్‌యాప్స్, ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్ వంటి విభాగాలలో సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు గైడ్ టీచర్ ద్వారా ప్రదర్శించారు. వాటిని జడ్జిల ఆధ్వర్యంలో ఉత్తమ ప్రాజెక్టులు ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగమణి,భాగ్యవతి, మునిరత్నమ్మ, సైన్స్ టీచర్లు దామోదర్, జాకీర్ హుస్సేన్, సి ఆర్‌పిలు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా

మున్సిపాల్టీని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి కోరారు. పట్టణంలోని నెహ్రూ నగర్‌లో బుధవారం హోం కంపోజిషన్‌పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా మాట్లాడుతూ పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 12 నుంచి 18వతేదీ వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తడిచెత్త, పొడిచెత్త, హానికరమైన పదార్థాలను వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అలా వేరు చేసిన చెత్తను చెత్త సేకరణకు వచ్చే వారికి అందివ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతను తప్పక పాటించాలని ఆయన సూచించారు. జమ్మలమడుగు నగర పంచాయతీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ప్రజలను కోరారు. స్థానిక మెయిన్ బజార్‌లో ప్లాస్టిక్ అమ్ముతున్న దుకాణదారులపై రూ.2,100 జరిమానా విధించి, ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు మునిసిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ చెత్త నుండి ఎరువులు తయారీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయొద్దని మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాలల్లో వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రమవుతాయని వివరించారు. భవిత పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఒ వసంత్, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పులివెందుల టౌన్ : పట్టణ పరిధిలోని నగిరిగుట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న రమణమ్మ బోద కొట్టం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ బుధవారం బాధిత కుటుంబాన్ని కలిసి ఆర్థికసాయం అందించారు. వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి, వీరారెడ్డి కూడా తమ వంతు సాయం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి ఉన్నారు.

రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ చేయూత

బ్రహ్మంగారిమఠం : మండలంలోని సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ రైతు పోచంరెడ్డి సుధాకర్ రెడ్డి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. అతనికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు బుధవారం పరామర్శించి, రూ.10,000 ఆర్థికసాయాన్ని అందించారు. భవిష్యత్తులో వారి పిల్లల చదువులకు సాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో రెడ్డి కమిటీ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు యరపరెడ్డి సురేంద్రరెడ్డి, రాష్ట్ర కోశాధికారి యంవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటి వింగ్ కార్యదర్శి శివానందరెడ్డి, రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి శివనాగిరెడ్డి, గౌరవ మహిళ సలహాదారులు రమణిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

భూమిని ఇప్పించి న్యాయం చేయండి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పోట్లదుర్తి గ్రామంలో తనకు చెందిన భూమిని అధికారులు అన్యాక్రాంతం చేసి వేరే వారి పేరిట రిజిష్టర్ చేశారని, తన భూమిని తనకు ఇప్పించాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సారెడ్డి కుళాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జైభీం పార్టీ కార్యాలయంలో జైభీం భారత్ జిల్లా కన్వీనర్ పల్లె రమేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుళాయిరెడ్డి, పల్లె రమేష్, శివ మాట్లాడుతూ 822 సర్వేనెంబర్లో 88 సెంట్లు, 829 సర్వే నెంబర్ 97 సెంట్లు తనకు చెందిందన్నారు. అయితే రెవెన్యూ అధికారులు కొంత మంది ఆ సర్వే నెంబర్లను లక్కిరెడ్డి రామచంద్రారెడ్డి అనే అతని పేరిట ఆన్‌లైన్‌లో రిజిష్టర్ చేశారన్నారు. ఈ సందర్భంగా తాను అధికారులను భూమి తనదని న్యాయం చేయాలని కోరినా వారు స్పందించలేదని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తన భూమిని సర్వే చేయించి ఎవరిదో తేల్చి న్యాయం చేయాలని వారు కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు గౌతమ్ విద్యార్థి

ప్రొద్దుటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కళాఉత్సవ్ 2022-23, 2డి విజువల్ ఆర్ట్స్ పోటీల్లో గౌతమ్ స్కూల్ విద్యార్థి జి.దీపి కాంజలి ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు స్కూల్ కరెస్పాండెంట్ సుధీర్‌నాయుడు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 9వ తరగతి విద్యార్థిని దీపికాంజలి డిశంబర్ 12, 13 తేదీల్లో రాష్ట్రస్థాయిలో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ విజయవాడలో నిర్వహించిన పోటీల్లో పాల్గొందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌సిఇఆర్‌టి సంచాలకులు బి.ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా మెమెంటోను అందుకున్నట్లు ఆయన తెలిపారు. దీపికాంజలిని కరస్పాండెంట్ సుధీర్, డైరెక్టర్ టిసియం నాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)

గ్రౌండ్‌ఫ్లోర్, కమ్మర్షియల్ బిల్డింగ్, డోర్ నెం.41/1454-2, శంకరపురం, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ 516002. ఇ-మెయిల్: kadapa@unionbankofindia.bank

(స్థిరాస్తి కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, రూల్ 8(1) ప్రకారం)

స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(2), తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాల మేరకు దిగువ సంతకం దారైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప శంకరాపురం బ్రాంచ్ (40750) అధీకృత అధికారి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు, హామీదారులైన 1. షేక్ మెహబూబ్ భాషా (రుణగ్రహీత) శ్రీమతి బి షేక్ ఫైరోజ్ (సహరుణగ్రహీత), డోర్ నెం.13/150, బికెఎం వీధి, కడప 516001 లకు నోటీసులో పేర్కొనబడిన బకాయి సొమ్ము వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులతో కలిపి రూ.9,04,305.50/-(తొమ్మిది లక్షల నాలుగు వేల మూడువందల ఐదు రూపాయలు యాభై పైసలు మాత్రమే) నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించాల్సిందిగా కోరుతూ ది.21-10-2019 న డిమాండ్ నోటీసు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు నిర్దేశిత గడువులోగా బకాయి సొమ్ము చెల్లించటంలో విఫలమైనందున దిగువ సంతకందారైన బ్యాంకు అధీకృత అధికారి పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(4),తో పాటు పైన పేర్కొనబడిన రూల్స్‌లోని రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాల మేరకు దిగువ పేర్కొనబడిన తనఖా ఆస్తులను ది.09-12-2022వ తేదీన స్వాధీన పరచుకున్నారని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.

ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శంకరాపురం బ్రాంచ్ ఆధీనంలో వున్నందున ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు సూచించడమైనది. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనల ప్రకారం ఈ నోటీసు ద్వారా లభించిన గడువులోగా బకాయి సొమ్ము పూర్తిగా చెల్లించి తనఖా ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా రుణగ్రహీతలకు సూచించటమైనది.

తనఖా ఆస్తుల వివరాలు

కడప నగరంలోని వార్డు నెం.13లో ఖాదర్‌ఖాన్ మసీదు వీధి దక్షిణం వైపు డి.ఐ.ఎన్ నెం.30/2బి/1ఎ1, డోర్ నెం.13/142 (పాత), 13/150(క్రొత్త) లో వున్న నివేశస్థలం, నివాసభవనం మొత్తం కలిపి 275.85 Sq. ft. or 30.65 Sq.ads. హద్దులు: తూర్పు: బికెఎం వీధి, పశ్చిమం: పఠాన్ బాషాకి చెందిన ఇల్లు, ఉత్తరం: షేక్ అల్లా భక్షుకు చెందిన ఇల్లు (డోర్ నెం.13/151-1), దక్షిణం: ఆదం సాహెబ్ చెందిన ఇల్లు (డోర్‌నెం.13/222).

తేది: 09-12-2022. సం.అధీకృత అధికారి,
స్థలం: కడప. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున

గుంతలమయంగా రహదారి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువ నుంచి రాణివనం వరకు రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. ఈ కారణంగా వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలుస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు నీరు నిల్వ ఉండడం కారణంగా గుంతలు కనిపించక జారిపడి ఆసుపత్రుల పాలవుతున్న సందర్భాలు తరచూ దర్శనమిస్తున్నాయి. రెవెన్యూ, మండల పరిషత్, పోస్టాఫీస్, ఎస్‌బిఐ, ప్రభుత్వ ఆసుపత్రి, మండల వ్యవసాయ కార్యాలయాలకు వెళ్లాలంటే ప్రజలు ఈ దారి నుంచే వెళ్లాలి. ప్రభుత్వాసుపత్రిలో ప్రతి మంగళవారం గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తుంటారు. పరీక్షల కోసం వచ్చే గర్భిణుల ఈ దారి గుండా ప్రయాణించడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడే బాలికల ఉన్నత పాఠశాల కూడా ఉంది. విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సందర్భంలో వాహనాల రాకపోకల వల్ల బురద నీరు వారి మీద పడుతోంది. స్థానిక ప్రజలు మాట్లాడుతూ గత నెల చివరి వారంలో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాణివనం, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో నిర్వహించారని, ఆ సందర్భంగా వారికి ఈ రోడ్డు దుస్థితి కనిపించలేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి సత్వరమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్‌బిఐ, పోస్టాఫీస్ వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు

ఆర్‌బికెలతో వ్యవసాయం పండుగ : ఎమ్మెల్యే

ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఇరగంరెడ్డి తిరపేల్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలతో వ్యవసాయం పండుగని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని వైసిపి జిల్లా ప్రచార కన్వీనర్ కల్లూరు నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బాగుండాలనే ఉద్దేశంతో సిఎం జగన్ సచివాలయాల్లోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సిఎం జగన్ పాలన చిత్తశుద్ధితో నిజాయితీగా సాగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా పథకం తీసుకొచ్చామన్నారు. నాగేంద్‌రెడ్డి శ్రద్ధతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. హైస్కూల్, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, అంగన్వాడీ, ప్రాథమిక వైద్యశాల ఆయన శ్రద్ధతో సుందరంగా తీర్చిదిద్దారన్నారు. కల్లూరు, నంగనూరు పల్లె, చెన్నమరాజుపల్లె వరకు రెండు లైన్ రోడ్డు రూ.9 కోట్లతో త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రేగులపల్లె గ్రామానికి రూ.1.50 కోట్లతో రహదారి పనులకు త్వరలో ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ దళారుల దగా నుండి రైతులను తప్పించడానికి రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, వైసిపి పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, టిడిపి బోర్డు మెంబర్ మారుతీప్రసాద్, డిసిసి వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి, కమలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పుల్లారెడ్డి, సర్పంచు వల్లూరు శివలక్ష్మి, ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి, ఎడిఎ సురేష్‌రెడ్డి, ఎఒ శివశంకర్‌రెడ్డి, పిఆర్ డిఇ మల్లేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో ప్రభుత్వం విఫలం : తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్ర సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి లోక్‌సభలో ఇచ్చిన రాత పూర్వక సమాధానం మేరకు ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం గత మూడేళ్లలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో కేవలం 5 ఇళ్లు మాత్రమే పూర్తి చేయడం అత్యంత దురదృష్టకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలు సొంతంగా ఇళ్లు కొట్టుకోవడం కష్టమని భావించి ప్రభుత్వమే పేదలకు ఇళ్లు కంటించేలా 1975లోనే నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక అమలు కార్యక్రమం చేర్చిందన్నారు. అప్పటి నుండి ప్రభుత్వాలే పేదలకు ఇళ్లు కట్టిస్తున్నట్లు చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు 60 లక్షల ఇళ్లు నిర్మించినట్లు తెలిపారు. 3.5 సెంట్లు స్థలంలో పేదలకు ఇళ్లు నిర్మించారన్నారు. గత మూడేళ్ల కాలంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద దేశ వ్యాప్తంగా 97, 67,825 ఇళ్లు పూర్తి కాగా, ఎపిలో మాత్రం 5 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని కేంద్ర మంత్రి చెప్పడం గర్హనీయమన్నారు. వైసిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని పేర్కొందన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను కూడా సద్వినియోగం చేసుకోలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. సిఎం జగన్‌తో పాటు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వైసిపి పాలనలో రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. గత మూడు సంవత్సరాల్లో మహిళల మిస్సింగ్ కేసులు 51 శాతం కాగా, అత్యాచారాలు 9.39 శాతం, దొంగతనాలు 4.61 శాతం, డెకాయిట్ కేసులు 85 శాతం పెరిగినట్లు చెప్పారు. నేరాలు అరికట్టేందుకు ప్రత్యేకశ్రద్ధ వహించాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఈ నెల 29, 30వ తేదీల్లో కడప నగరంలో నిర్వహించనున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు ఏరియా ఉపాధ్యక్షులు వీరనాల శివ నారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు దాసరి విజయ్ కోరారు. ఆ మేరకు వారు స్థానిక పాత బస్టాండ్‌లోని ఆటో స్టాండ్ వద్ద బుధవారం కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను హరించేలా విధానాలు తీసుకొస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చి కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని తీసుకొస్తోందాన్నరు. మహాసభలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ హాజరవుతున్నారని తెలిపారు. కార్మిక లోకం అంతా కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆటో కార్మికులు రాజు, సుబహాన్, దివాకర్, రవి, రఘు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

అలుపెరుగని పోరాట యోధుడు 'మాకినేని'

మాకినేని చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

బ్రహ్మంగారిమఠం : పీడత ప్రజల విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు మాకినేని బసవపున్నయ్య అని సిపిఎం మండల కార్యదర్శి సానా గోవింద్ పేర్కొన్నారు. మాకినేని వర్ధంతి సందర్భంగా బుధవారం మండలంలోని సుందరయ్య భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ మాకినేని బసవ పున్నయ్య (1914-1992) భారత కమ్యూనిస్టు ఉద్యమ అత్యున్నత నేతల్లో ముఖ్యులని తెలిపారు. ఉద్యమం వివిధ దశల్లో మార్గదర్శకత్వం వహించడమేగాక సైద్ధాంతికంగా కీలక భూమిక పోషించిన మేధా సంపన్నుడని కొనియాడారు. తన శక్తియుక్తులన్నిటినీ ప్రజల కోసం, ప్రజా ఉద్యమాల కోసమే అంకితం చేసి ఆఖరు వరకూ పోరాడిన అచంచల యోధుడుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్‌కుమార్, మేరీ, నాయకులు భాస్కర్, జయన్న, రాహుల్, సందీప్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి - పెద్దముడియం

మాండూస్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని పెద్ద పసుపల గ్రామంలో దెబ్బతిన్న పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పచ్చజొన్న పదివేల ఎకరాల్లో గాలి వల్ల పడిపోయిందన్నారు. 20 రోజుల్లో చేతికి రావలిసిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. మిరప, మినుము, ధనియాల పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. శనగ పంట పూత రాలి పోయిందన్నారు. అన్ని రకాల పంటలు దెబ్బతిని మండల రైతులు కుదేలవుతున్నా వ్యవసాయ అధికారి పంటలను పరిశీలించలేదని పెద్ద పసుపుల గ్రామ రైతులు వాపోయారు. కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, పొన్నతోట మల్లికార్జున, వెంకటేశ్వరరెడ్డి, బాబు రెడ్డి, కోన పుల్లారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, విష్ణు, ద్వారకానాథ్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, తలారి మహేష్, శ్రీనివాసులు, చెన్నారెడ్డి, సంజీవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న భూపేష్‌రెడ్డి

ఒక్క ఛాన్స్ పేరుతో నట్టేటముంచిన జగన్

ప్రజాశక్తి - వేంపల్లె

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధరలను పెంచి రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రారెడ్డి విమర్శించారు. మండలశాఖ టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఇడుపులపాయి, వీరన్నగట్టుపల్లె గ్రామాల్లో బుధవారం ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనేది ఎక్కడా కనపడలేదని తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ సరిగాలేవన్నారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, పోతిరెడ్డి శివ, పిపి చెంద్రాయుడు, గౌస్‌బాబా, దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటస్వామి, సుబ్బరాయుడు, ఆర్‌వి రమేష్, తెలంగాణ వలి, మహమ్మద్ హాఫీజ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వ గుర్తింపు

ప్రొద్దుటూరు : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి చొరవతో తనకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు దక్కిందని ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ ఉర్దూ కవి అప్సర్ దకని పేర్కొన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ తరపున ఇటీవల గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు. ఇందుకు సిఫారసు చేసిన ఎమ్మెల్యేను బుదవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన కృతజ్ఞతాపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో 14వవార్డు కౌన్సిలర్ జీలాన్, వైసిపి నాయకులు షేక్‌నూరి, హిదాయత్, వడ్ల దాదాపీర్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఈశ్వరీదేవి ఆరాధన

బ్రహ్మంగారిమఠం : శ్రీ ఈశ్వరిదేవి ఆరాధన గురుపూజోత్సవాలు గురువానం నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ కార్యనిర్వాహణాధికారి బివి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఆయా రోజుల్లో నిర్వహించనున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఆరాధన సందర్భంగా మఠం చలువ పందిళ్లు, విద్యుదీపాలంకరణతో శోభాయమానాన్ని సంతరించుకుంది.

డాక్టర్ బాల కొండ్రాయుడును సన్మానిస్తున్న వివిధ శాఖల ఉన్నతాధికారులు

డాక్టర్ బాలకొండ్రాయుడు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ జి. బాలకొండ్రాయుడు సేవలు మరువలేనివని పలువురు ప్రశంసించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి (పిజి) డాక్టర్ బాలకొండయ్యకు కడప రిమ్స్‌లో ఎంఎస్ జనరల్ సీటు వచ్చింది. మండల ఇఒ వెంకటసుబ్బారెడ్డి, ఎంఇఒ స్వర్ణలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో చికిత్సలు అందిస్తూ, అందరి మన్ననలను పొందారన్నారు. సన్మానం పొందిన వైద్యాధికారి డాక్టర్ బాలకొండ్రాయుడు మాట్లాడుతూ మార్చిలో ఖాజీపేటకు వచ్చినప్పటి నుంచి పిహెచ్‌సి జిల్లాలో అన్ని జాతీయ కార్యక్రమాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మండలంలోని అన్ని శాఖల ఉద్యోగుల సహకారంతో మనం ముందున్నామన్నారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రాష్ట్ర స్థాయిలో కూడా 4 ర్యాంక్ సాధించిందన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ బాబు రామచంద్ర, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, మండల వెలుగు ఎపిఎం శైలజ, హెల్త్ సూపర్ వైజర్ సునీల్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సమన్వయ కర్త నాగ మల్లేశ్వరమ్మ సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బుధవారం స్వాతి సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ కౌమర దశలోనే శరీరంలో మార్పులు చేర్పులు అనేవి ఉంటాయని తెలిపారు. యుక్త వయస్సులో ఆలోచనలు వేరుగా ఉంటాయన్నారు. చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి అలవాట్లుపైనే దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శైలజ, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఉమెన్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆజాదీకి అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం డాక్టర్ సాయి చరిత ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా నిర్వహించారు. పాఠశాలలోని బాల బాలికలకు రక్త పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వ హించారు. కౌమార దశలో రక్తహీనత రాకుండా చూసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. బాలికలకు శానిటరి పాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెల్త్ సూపర్‌వైజర్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని చియ్యపాడు ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో కొంత కాలంగా తొలగించని వ్యర్థ పదార్థాలు, పిచ్చి మొక్క లను విశ్వనాథపురం గ్రామానికి చెందిన ఇఆర్‌కెఆర్ ట్రస్ట్ చైర్మన్ ఇరగంరెడ్డి కార్తీక్‌రెడ్డి స్వచ్ఛందంగా తొలగించారు. పాఠశాలకు వెళ్లే దారిలో చాలా అధ్వానంగా ఉండడంతో కాలనీ యువకుల అభ్యర్థన మేరకు జెసిబితో పిచ్చి మొక్కలు, మట్టి తొలగించారు. శుభ్రం చేసిన ప్రాంతంలో రోడ్డు వెంట మొక్కలు నాటారు. స్వచ్ఛందంగా కార్తిక్‌రెడ్డి గ్రామంలో మంచి పని చేసేందుకు ముందుకు రావడంతో స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, ఇఆర్‌కెఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న కార్తిక్‌రెడ్డి

లక్ష్మీపేట సబ్‌స్టేషన్ కాంట్రాక్ట్ ఆపరేటర్ మృతి

చాపాడు : మండలంలోని లక్ష్మీపేట సబ్‌స్టేషన్ కాంట్రాక్టు ఆపరేటర్ గొడుగు రాజేంద్ర (34) బుధవారం మృతి చెందారు. బంధువులు తెలిపిన మేరకు వివరాలిలా.. గత సోమవారం తెల్లవారుజామున విధి నిర్వహణలో ఉండగా అస్వస్థకు గురికావడంతో చికిత్స కోసం తిరుపతికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గతేడాది కుందు, పెన్నా వరద ఉధృతికి స్తంభాలు అధికంగా పడిపోవడంతో వాటి మరమ్మతులకు రాజేంద్రను పంపారు. ప్రమాదవశాత్తూ స్తంభం ఎక్కుతూ గాయపడ్డాడు. అప్పటి నుండి అనారోగ్యంతో బాధపడుతూ విధులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వం తరపున ఆర్థికసాయం అందించి, ఆయన కుటుంబ సభ్యులకు ఉద్యోగాన్ని మంజూరు చేయాలని కోరుతున్నారు. మృతదేహాన్ని మాజీ ఎంపిపి డి.గురివిరెడ్డి, జిల్లా రైతు సలహా మండలి సభ్యులు నారాయణరెడ్డి, లక్ష్మీపేట సర్పంచు భర్త చంద్రమోహన్‌రెడ్డి, అల్లాడుపల్లె సర్పంచు కిషోర్‌కుమార్‌రెడ్డి, జయరాజు, టిడిపి నాయకులు నారపురెడ్డి, ట్రాన్స్ కో సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

రైతు భరోసా కేంద్రాల్లో తనిఖీ

ముద్దనూరు : మండలంలోని నల్లబల్లె, యామవరం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిజిటల్ కియోస్క్ మిషన్‌లో ఎరువుల నిల్వ, అమ్మకాలు, డిబిటి వివరాలను డిజిటల్ కియోస్క్ మిషన్‌లో పరిశీలించారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ డిజిటల్ కియోస్క్ మిషన్ల పని తీరును, రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు.

నేడు కొర్రపాడులో ఎమ్మెల్యే పర్యటన

ముద్దనూరు : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొర్రపాడు గ్రామంలో గురువారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బుధవారం మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my Client Cherukuru Babamma, w/o - Cheru Nagur, resident of YMR Colony, Proddatur Town, kadapa District. Iam issuing the following notice to the general public that my client purchased the below mentioned Schedule property from Vundela Lakshmi Reddy under registered sale deed No. 3596/2005 dated 30/6/2005. If any objections one as any Claims, objections shall be informed to the below mentioned address within 10 days from the date of issuance of this notice along with undersigned necessary documentary evidence. If no objections are received further action will be taken concluding that the property is free from all claims and objections from the public.

Schedule property

Item numbes 1, Site Situated in the Village limits of Bollavaram Village, Harijanavada area, ward no-1, proddatur Town and muncipality, kadapa District.

Boundaries: East- public roadwest- 2nd item of the property. North- public road leading to JammalamaduguSouth - by the balance site of executant i.e.,Vunda Lakshmi Reddy and Harijanawada.

ITEM NO.2

Site situated in the village limits of Bollavaram, Harijanawada area, Ward No.1, Proddatur town and Municipality, Proddatur Sub-District, Proddatur Registration District, YSR Kadapa District covered by Survey Number 564 an extent of 66 Square Yards.

Bounded by:- East: 1st Item of the property, West: By the rastha and by the house bearing D.No.1/529, 530, North: Site belonging to Christian people South: By the balance site of executant i.e., Vundela Lakshmi Reddy and Open site belonging to Christian people.

B.Nagasheshudu, B.A., B.L.,
Advocate and Notary
D.no-3/1321-1, Holmespet,
Proddatur-516360, Kadapa District.